# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం

01.01.2026


## ఎల్కతుర్తి కుటీరం నుంచి శబరిమలైకి భక్తిశ్రద్ధలతో బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 31 :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అయ్యప్ప కుటీరం నుంచి శబరిమలై మహాయాత్రకు అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో బయలుదేరారు నలభై ఒకటి రోజుల వ్రత దీక్షను పూర్తి చేసిన స్వాములు ఇరుముడులు ధరించి మాలలు వేసుకొని "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో యాత్ర ప్రారంభించారు యాత్రకు ముందు కూటిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం గ్రామస్తులు స్వాములకు పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిని దర్శించుకోవడం కోసం చేపట్టిన ఈ యాత్ర ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది అయ్యప్ప స్వాముల యాత్ర సందరరేగా ఎల్కతుర్తి కుటీరం భక్తులతో కిటకిటలాడింది ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించిందని స్థానికులు తెలిపారు



## వేములవాడ,సిరిసిల్ల మున్సిపాలిటీలను - బీజేపీకి అప్పగించండి

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
- ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విజప్తి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బీజేపీ నాయకులంతా ఐక్యంగా ఉంటే సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం తథ్యమని వెల్లడి సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని స్పష్టీకరణ జిల్లా నేతలతో బండి సంజయ్ సిరిసిల్ల, వేములాడ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పదేళ్ల బీఆర్ఎస్ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండు మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రజలకు విజప్తి చేశారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో పాదయాత్ర చేసి ఇంటింటికీ వెళ్లాలని పిలుపునిచ్చారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు సిరిసిల్లలోని మణికంఠ ఫంక్షన్ హాలులో జిల్లా ముఖ్య నేతలతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. బండి సంజయ్ తోపాటు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ,డా.చెన్నమనేని వికాస్ రావు,బోయినపల్లి ప్రవీణ్ రావు,మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష?, ఎర్రం మహేశ్, కుమ్మరి శంకర్,సిరికొండ శ్రీనివాస్, తిరుపతి రెడ్డి తదితరులు హాజరయ్యారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరైనారు.

## విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టాలి

- గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ బూర ఉమా రమేష్
- ఘనంగా 'టాలెంట్ టెస్ట్' విజేతల సత్కారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

విద్యార్థుల్లో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికితీసినప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'గౌతమ్ టాలెంట్ టెస్ట్' మొదటి దశ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.ఈ సందరరేగా ఉమా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తమ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయన్నారు సంస్థ చైర్మన్ ఎం. వెంకటనారాయణ పర్యవేక్షణలో నిరంతరం ఇలాంటి మేధో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు పరీక్షలు రాయడం వల్ల విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం పోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు మొదటి దశలో సత్తా చాటిన విద్యార్థులు తదుపరి నిర్వహించే రెండో దశ పోటీల్లోనూ ప్రతిభ చూపి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యా ప్రమాణాల పెంపునకు తమ సంస్థ తీసుకుంటున్న చొరవను ఈ సందరరేగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికిషన్, ఉపాధ్యాయురాలు ఉన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకుందాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి నిర్లక్ష్యం వల్ల విషాధంగా మరకూ డదు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు. డీజేలు, అధిక శబ్ద పరికరాలపై పూర్తి నిషేధం ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే,వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం.న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్2026 సంవత్సరంలో ప్రజలందరికి మంచి కలగాలని ఆశిస్తూ , జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తెలిపారు.

## బీఆర్ఎస్ శ్రేణులకునిరాశ

# అసెంబ్లీ సమావేశాలవేళ షాకిచ్చినకేసీఆర్

- ప్రభుత్వంతోలుఒలిచేస్తాననిమళ్లీ సైలెంట్ మోడ్‌లోకి?
- ఇలావచ్చినట్లేవచ్చిఅలా- వెళ్ళటంతోబీఆర్ఎస్ శ్రేణుల్లోనిరాశ?
- రాష్ట్రానికిఅన్యాయం జరుగుతుందన్న ఆయన చర్య పైదిగ్రారేతి?

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

జనవరి 2వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో కేసీఆర్ పాల్గొంటారని ఆశగా ఎదురుచూసిన గులాబీ శ్రేణులకు పార్టీ అధినేత షాక్ ఇవ్వబోతున్నారా?

### ప్రభుత్వంతోలుఒలిచేస్తానని మళ్లీసైలెంట్ మోడ్‌లోకి ?

ఇకపై తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రభుత్వం తోలు ఒలిచేస్తానన్న కేసీఆర్ మళ్లీ సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారా? తాజాగా ఆయన హైదరాబాద్‌ను వీడి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడంతో అవుననే సమాధానం వినిపిస్తోంది. సుదీర విరామం తర్వాత ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌ను వీడి హైదరాబాద్ నంది నగర్ నివాసానికి వచ్చి అసెంబ్లీ తొలిరోజు సభకు హాజరైన కేసీఆర్ నిన్న రాత్రి తిరిగి ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో ఆయన ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటారా? లేదా? అనే దానిపై ఉత్కంఠ నెలకొన్నది.

### ఇలావచ్చినట్లేవచ్చి అలా వెళ్ళటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనిరాశ?

కేసీఆర్ ఈ నెల 21 తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్త ృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఓ లెక్క రేపటి నుంచి మలో రెక్క నేనే స్వయంగా రంగంలోకి వస్తున్నా ప్రజలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం తోలు తీస్తానంటూ స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు. అటునుంచి ఎర్రవెల్లి వెళ్లిపోయిన కేసీఆర్ గత ఆదివారం హుటాహుటిన హైదరాబాద్‌కు వచ్చారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సభలో కేవలం 3 నిమిషాలు మాత్రమే ఉన్న గులాబీ బాస్ రిజిస్టర్‌లో సంతకం పెట్టి తిరిగి నందినగర్ నివాసానికి చేరుకున్నారు. నిన్న పార్టీ శ్రేణులతో కలిసి వారితో ఫొటోలు దిగిన అధినేత అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్లను ప్రకటించారు. ఆ వెంటనే ఎర్రవల్లికి వెళ్లిపోయారు. దీంతో కేసీఆర్ ఇలా వచ్చి వెళ్లిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్న ఆయన చర్యపై దిగ్రారేతి

ఇటీవల కేసీఆర్ వ్యాఖ్యలు విన్న ప్రజలు తిరిగి వింటేజ్ కేసీఆర్‌ను చూస్తున్నామనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా క ృషా?, గోదావరి జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై స్పందిస్తూ రేవంత్‌రెడ్డి, చంద్రబాబులను టార్గెట్ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా కేసీఆర్ సెంటర్ ఆఫ్ ది ఎట్రాక్షన్‌గా మారిపోయారు. ఈ క్రమంలో స్టేట్ పాలిటిక్స్ సైతం నీటి అంశం చుట్టే చక్కర్లు




కొడుతుండటంతో అసెంబ్లీ వేదికగా కేసీఆర్ తన సత్తా చూపబోతున్నారని కాంగ్రెస్, బీజేపీలను కార్నర్ చేయబోతున్నారనే చర్చ సాగుతోంది. ఇలాంటి తరుణంలో ఆయన ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం బీఆర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకు గురి చేసింది.

# వలస కూలీల వేదన..










**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

పత్తి, వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గురించి లేదా యూరియా కోసం సొసైటీల వద్ద తెల్లవారుజామునే రైతులు పడిగాపులు కాయడం గురించి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో కొల్ల ఫారం, చేపల పెంపకం, ఇటుకల బట్టీలో పనులు, వ్యవసాయ పనులు, వివాహ వేడుకల్లో వేసి టెంట్ పనుల వరకు వలస కార్మికుల చేతులు తగలని పనులు లేవంటే అతిశయోక్తి కాదు. అలాంటి గొప్ప శ్రమజీవుల కష్టాన్నికి కరోనా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలో మానవత్వం ఉన్న మనుషులు అండగా ఉండి ఆదర్శప్రాయంగా నిలిచిన వారు లేకపోలేదు. అలాంటి మానవత్వం ఉన్న మనుషుల మధ్యనే మనిషిని మనిషిగా చూడని వ్యక్తులు కూలీల కడుపు కొడుతూ వారిని నిండా దోచుకుంటున్న ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో వెలుగులోకి వచ్చింది. రెక్కాడితేగానీ డొక్కాడని వలస కూలీలు భద్రత భరోసా లేని పనుల కోసం రాజస్థాన్ రాష్ట్రం నుంచి మంచిర్యాల జిల్లా మందమర్రికి వచ్చిన ముప్పై ఐదు మంది కూలీల దీనగాధ వారి మాటల్లో. మా పేర్లు అత్రూ ఖాన్, చిరంజీవి మేము నెల రోజుల క్రితం రాజస్థాన్ రాష్ట్రంలోని భారత్ పూర్ జిల్లా, కామ తాలూకా ఉదాగా గ్రామం నుండి 15 కుటుంబాలు చంటి పిల్లలతో సహా కూలి పనుల కోసం వచ్చాం. బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో దిగిన అనంతరం ఇద్దరు ఆటో డ్రైవర్లు తమకు తెలిసిన మందమర్రి చిరకుంట వ్యక్తి వద్ద మూడు నెలల పాటు పని ఉందని చెప్పి మండలంలోని శంకర్ పల్లీ గ్రామ సరిహద్దులో ఉంచారన్నారు. నివాసం, భోజన సదుపాయాలు నిత్యావసర సరుకులు, వైద్య ఖర్చులు భరిస్తామని హామీతో పాటుగా కేజీ పత్తికి 12 రూపాయల చొప్పున ఇస్తామని తీసుకవచ్చారని అన్నారు. రోజుకు 12 గంటల పాటు నలుబై ఐదు మంది కూలీలు శ్రమించి 2,60000 రూపాయల మేరకు పని చేసినట్లు తెలిపారు. తమకు 1,24000 రూపాయల వరకు చెల్లించినట్లు గడిచిన పది రోజులుగా పని కల్పించకుండా స్థానిక ఇటుకల బట్టీలో పనిచేయమంటున్నారని అన్నారు. తమకు వ్యవసాయ పనులు మాత్రమే తెలుసని అంటే కనీసం బోజన సదుపాయాలు అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. బాలుడితో సహా ఇద్దరు వ ృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని తమతో వచ్చిన మరో మూడు కుటుంబాలు గ్రామానికి వెనుదిరిగి వెళ్ళిపోయారని తమను పట్టించుకునే వారు లేరని బోరుమన్నారు. తమకు రావలసిన మిగిలిన డబ్బులు ఇవ్వాలని సదురు వ్యక్తులను వేడుకుంటే అక్కడ చెట్టుమీద చింతకాయల తెంపినందుకు, నీటి వసతులు కల్పించిన పైపు పగిలిందని, 12 పాల్టిన్ గుడిసెలకు ఒక్క బల్బ్ విద్యుత్ కోసం అలాగే బియ్యం నిత్యావసర సరుకులు అంటూ లెక్కలు చెప్పి డబ్బులు కోత విధించారని తమ డబ్బు ఇవ్వడం లేదని కూలీలు కన్నీరుమున్నీరయ్యారు. ఎక్కడికి వెళ్ళాలో ఎవ్వరిని ఆశ్రయించాలో తెలియదని పట్టణ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని తమ గ్రామానికి తిరిగి తము వెళ్లిపోతామని చేతులు జోడించి వేడుకుంటున్నారు. ఇటుక బట్టి కూలీలు, వలస కూలీలు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టిన కూలి బ్రతుకులకు భద్రత బరోసా కల్పించడంలో ప్రకటనల వరకే పరిమితం కావడం కనిపిస్తుంది. మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, పట్టణ పోలీసులు ద ృష్టి పెడితే తప్ప వలస కూలీలు తమ రాష్ట్రానికి వెళ్లిపోయే పరిస్థితి కనిపించడం లేదు.

# నీలగిరివార్త సంపాదకీయం

## ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్‌ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు.

## శివధనుర్భంగం.. దాని ప్రాదుర్భావం

పూర్వం దక్ష ప్రజాపతి శివుడికి హవిస్సులు ఇవ్వకుండా యాగము ప్రారంభించాడు. శివుడులేని చోట మంగళం ఎలా ఉంటుందని దక్షుని కుమార్తె అయిన సతీదేవి (పార్వతీదేవి) యోగాగ్నిలో శరీరాన్ని వదిలింది. ఆగ్రహించిన శివుడు రుద్రుడయ్యాడు.అసలు ఇలాంటి యాగానికి దేవతలు ఎందుకు వెళ్ళారని ఆయన ధనుస్సు పట్టుకున్నాడు. వెంటనే దేవతలు ప్రార్థించగా ఆయన శాంతించాడు.ఆ ధనుస్సుని జనక మహారాజు వంశములో పుట్టిన దేవరాతుడు అనే రాజు దగ్గర న్యాసంగా (అంటే కొంతకాలం ఉంచారు) ఉంచారు.అప్పుడా దేవరాతుడు ఆ ధనుస్సుని ఒక మంజూషలో(పెద్ద పెట్టె) పెట్టాడు.చక్రాలున్న ఆ మంజూషలో శివ ధనుస్సు ఉండగా తొయ్యాలంటే దాదాపు 5000 మంది కావాలి.అలా ఆ విదేహ వంశీయులు ఆ శివ ధనుస్సుని రోజూ పూజిస్తూ పరమ పవిత్రంగా చూసుకుంటూ ఉన్నారు.సంతానము కొరకై యజ్ఞనియమముగా జనక మహారాజు భూమిని దున్నగా అలా దున్నుతున్నప్పుడు నాగటి చాలుకి తగిలి ఒక బాలిక తనంత తానుగా పైకి లేచింది.నాగటి చాలుకి తగిలి పైకి వచ్చింది.అలాగే భూమికి ఉన్నంత ఓర్పు ఉన్నది కనుక ఆమెని సీతా అని పిలిచారు.(జనకుని కూతురు కనుక జానకి, మిథిలా నగరంలో పుట్టింది కనుక మైథిలి,దేహం మీద భ్రాంతిలేని విదేహ వంశంలో పుట్టింది కనుక వైదేహి అని సీతమ్మకి పేర్లు).ఆమె అయోనిజ,ఒక స్త్రీ కడుపుతో గర్భవాసం చేసి పైకి వచ్చినది కాదు.ఆమె అద్భుతమైన సౌందర్యరాశి.ఆమెని చూసిన దేవతలు,రాక్షసులు,యక్షులు మొదలైన వాళ్ళందరూ ఆమెని తమ భార్య చేసుకొందామన్న వ్యామోహం పొందారు. అందుకని ఆమెని వీర్య శుల్కగా( పరాక్రమము చేత గెలుచుకోబడవలసినది) ప్రకటించి శివ ధనుస్సుని ఎక్కుపెట్టిన వాడికి ఇస్తాను అన్నాను.అలా ఎందరో రాజులు వచ్చారు శివ ధనుస్సుని ఎక్కుపెట్టడానికి, కొంతమంది ఆ ధనుస్సుని చూడగానే పడిపోయారు. ఎవరూ కనీసం దాన్ని కదపలేకపోయారు.వచ్చిన వాళ్ళందరూ భగ్నహృదయాలతో వెనుదిరిగే వారు.ఈ జనకుడు పెట్టిన పరీక్షలో ఎవరమూ గెలవలేము,ఆ ధనుస్సుని ఎవరమూ ఎక్కుపెట్టలేము.కనుక మనందరమూ ఒకటై జనకుడి మీదకి యుద్ధానికి వెళదాము అని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి మిథిలా రాజ్యం మీదకి యుద్ధానికి వచ్చారు.అప్పుడు రాజ్యం చుట్టూ ఒక పెద్ద అగడ్త (భూమిని తవ్వి దానిని నీళ్ళతో నింపుతారు) తవ్వి, ద్వారాలు మూసేశాము.ఒక సంవత్సరం పాటు యుద్ధం జరిగాక ఆహార నిల్వలు క్షీణించి పోయాయి.అప్పుడు జనక మహారాజు తపస్సు చేసాడు.తపస్సుకి మెచ్చిన దేవతలు తమ సైన్యాన్ని జనక మహారాజుకు కటాక్షించారు. ఆ దేవతా సైన్యంతో రాజులని ఓడించాడు జనకుడు. ఇదంతా జనకుడు విశ్వామిత్రుడికి ఆయన వెంట వెళ్ళిన రామలక్ష్మణులకి చెప్పాడు.ఆ తరువాత జనకుడు "ఒకవేళ ఈ రాముడు శివ ధనుస్సుని ఎక్కుపెట్టగలిగితే, నేను నా కూతురు సీతని కన్యాదానముగా ఇస్తాను" అన్నాడు.ఆ శివ ధనుస్సుని తెప్పిస్తే మా పిల్లలు ఒకసారి చూస్తారు అని విశ్వామిత్రుడు అన్నాడు.అప్పుడా ఎనిమిది చక్రాలు కలిగిన మంజూషని లాక్కొని వచ్చారు.ఒక మనిషి అసలు ఈ ధనుస్సుని పైకి ఎత్తి, వింటినారిని లాగి కట్టడం జరుగుతుందా! సరే ఏదో అడిగారు కాబట్టి ఆ ధనుస్సుని తీసుకోచ్చాము చూడండి అని జనకుడు అన్నాడు.అప్పుడు విశ్వామిత్రుడు ఆ ధనుస్సుని ఒకసారి చూడమని రాముడితో చెప్పాడు. అప్పుడు రాముడు ఆ మంజూషని తెరువగా అందులో పాము పడుకున్నట్టు ఆ ధనుస్సు ఉంది.క్షత్రియుడైన రాముడు ఆ ధనుస్సుని చూడగానే చాలా ఉత్సాహపడి ఈ ధనుస్సు ఎంతో బాగుంది.దీన్ని ముట్టు కుంటాను.తరువాత ఎక్కుపెడతాను అని విశ్వామిత్రుడిని అడిగాడు. ఆయన అలాగే ఎక్కుపెట్టు అన్నాడు.రాముడు ఆ ధనుస్సుని ఎంతో తేలికగా,కష్టం లేకుండా పైకి ఎత్తి,నారి కడదామని లాగేసరికి,వంగిన ఆ ధనుస్సు మధ్యలో "ఫడేల్" అని గట్టి శబ్దంతో విరిగిపోయింది. పిడుగులు పడే శబ్దంతో ఆ శివ ధనుస్సు విరిగేసరికి రాముడు, లక్ష్మణుడు, విశ్వామిత్రుడు, జనకుడు తప్ప అక్కడున్న మిగతా వారందరూ మూర్ఛ పోయారు.అప్పుడు జనకుడు 'మహానుభావ విశ్వామిత్రా! నీకు తెలుసు.అందుకే ఈ పిల్లలు ఇద్దరినీ తీసు కొచ్చావు, రాముడు దశరథాత్మజుడు ఈ సంఘటన అద్భుతం, ఊహించరానిది,ఎవరూ వాదించరానిది.సీతమ్మ మా వంశంలో జన్మించి తగిన భర్తని పొంది మా వంశ గౌరవాన్ని నిలబెట్టింది" అన్నాడు.అలా శివధనుర్భంగం జరిగింది.



### శివ పూజ....

ఒక గ్రామంలో నిత్యం శివ పూజ చేసే శివ భక్తుడు ఉండేవారు.శివ నామ స్మరణ చేయకుండా మంచి నీళ్ళు కూడా ముట్టుకోని మహా భక్తుడు కొద్దిగా వ్యవసాయ భూమి ఉంటే సాగు చేసుకుంటూ కుటుంబ పోషించు కునేవారు. నిత్య అనుష్ఠానపరుడు శివనామమే ఊపిరిగా బతికే ఆ శివ భక్తుడు ఏ పని చేసిన శివ నామ స్మరణతో చేయడం వల్ల అది మహా తపస్సు అయ్యింది.అతనికి రకరకాల పూలతో శివయ్య ని అలంకారం చేసి మురిసిపోవడం పూలతో అర్చన చేయడం చాలా ఆనందంగా ఉండేది. వీరి భక్తిని ఒక మేకలు కాచే గొల్లవాడు గమనిస్తూ వారి లాగా పూజ చేయలేక పోయిన శివ నామ స్మరణ చేయడం అలవాటు చేసుకున్నాడు. వారిలాగా మంత్రాలతో అనుష్ఠానం చేయలేను కనుక కనీసం వారు చేసే పూజలో ఏదో రూపంలో పాలు పంచుకోవాలి అని ఆశతో ఒక రోజు శివ గానం చేస్తూ అనేక రకాల పూలు చెట్లల్లో సేకరించి శివ భక్తుని గుమ్మం ముందు నిల్చుని వివిధ రకాల పుష్పాలు వారికి చూపించి స్వామి నేను మీలాగా మంత్రాలతో కీర్తనలతో స్వామి కి పూజ చేసి మెప్పించ లేను నాకు అంత చదువు లేదు శివ నామ స్మరణ తప్ప ఇంక ఏమీ తెలియదు మీరు చేసే శివ పూజ నాకు చాలా ఇష్టం ఈ పూలను శివ పూజకు ఉపయోగిస్తే స్వామి కరుణించాడని సంతోషిస్తాను.మీరు అనుమతిస్తే ప్రతి రోజు మీ పూజకు పువ్వులు సేకరించి సేవ చేసుకుంటాను అని వేడుకున్నాడు.మహా భక్తుడు అయిన ఆయన అతన్ని గమనిస్తున్నారు ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం లేదు చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది.పేదవాడు శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడు ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషం అలాగే కానివ్వు అని ఒప్పుకున్నారు. శివుడే వరం ఇచ్చినట్టుగా అతను పొంగిపోయాడు.ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇచ్చే వాడు పూజ జరిగే సమయంలో కిటికీ లోనుండి చూసి శివ నామ స్మరణతో పొంగిపోయే వాడు. ఇలాగే కాలం గడిచింది ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు.ఆ గొల్లవాని కోసం శివుడు పూల పల్లకిని పంపిస్తాడు.అది గమనించిన శివ భక్తుడు ఆ గొల్లవాన్ని తీసుకొని వెళ్లడానికి ఆ పల్లకీ వచ్చింది ఎందుకు అని అడుగుతారు.'అతను మహా శివ భక్తుడు శివ నామ స్మరణతో ప్రతి నిత్యం నామ స్మరణ చేస్తూ ఒక మహా శివ భక్తుడు చేసే శివ పూజకు భక్తిగా పూలు సమర్పించే వాడు అతను భక్తిగా సేకరించే సమయంలోనే ఆ పూలు శివ పాదాల చెంతకు చేరేవి అతని భక్తికి మెచ్చి అతను ఒక భక్తుడికి మంచి మనసుతో సహాయం చేయడం వల్ల తన కర్మల నుండి విముక్తి కలిగి ఆ శివయ్యే పూల పల్లకీ పంపారు' అని వివరించారు.ఆ శివ భక్తుడికి ఆశ్చర్యం తో పాటు నిస్వార్థమైన సేవకు దక్కిన ఫలితాన్ని చూసి ఆనంద పడ్డారు.శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు.

**"తోడు తొడటన్న తొడనే ఉన్నాడు**
**లేడు లేడటన్న లేనె లేడు**
**కాదు కాదటన్న కానేకాడు**
**విశ్వదాభిరామ వినురవేమ"**

భగవంతుని విషయంలో నమ్మేవారు కొందరు నమ్మనివారు కొందరు,అటు ఇటుగా కొందరు ఉంటారు. భగవంతుడు కూడా అలాగే ఉంటాడు.పరమేశ్వరుడు ఉన్నాడు అని పూర్తిగా నమ్మి, సంపూర్ణమైన భక్తి విశ్వాసములతో ఎవరైతే ఆయనను సేవిస్తూ ఉంటారో అటువంటి వారు ఎపుడైనా ఆపద వచ్చినప్పుడు పరమేశ్వరా నీవే దిక్కు అని తలిస్తే చాలు తప్పకుండా ఆదుకుంటాడు.అదే విధంగా లేదు అన్న వారికి లేనట్లుగాను, కాదు అన్న వారికి కానట్లుగాను ఉంటాడు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు కూడా అదే చెప్పాడు.నన్ను ఎవరెవరు ఏవిదంగా తలిస్తే వారిని నేను ఆవిధంగానే గానే అనుగ్రహిస్తున్నాను అని చెప్పాడు కదా!

### విభూతి ధారణ ప్రాముఖ్యత

విభూతిని ధరించి నప్పుడు మనకు ఈశ్వరుడు స్మరణకు వస్తాడు.బ్రహ్మ మన లలాటంపై లిఖించిన కీడు ఈశ్వరుని కరుణవలన తొలగి మన బాధలు నశిస్తాయి.

కనుక ప్రతివాడు ప్రాతఃకాలంలో లేచి స్నానాది కాలకృత్యాలు నెరవేర్చుకొని, ఫాల భాగంపై విభూతిని ధరించి సంధ్యా వందనం, దేవతారాధనచేసి ఈశ్వరకృపకు పాత్రుడై దినచర్యలకు సమాయత్తం కావాలి. విభూతి ధారణ పరమేశ్వరుని స్ఫురింపజేస్తుంది.

**"విభూతిర్భూతిరైశ్వర్యమ్'**

విభూతి అంటేనే ఐశ్వర్యం. లక్ష్మీ నిలయమైన గోవు పృష్ఠభాగాన్నుండి వెలువడే ఆవుపేడతో విభూతి తయారు చేసికోవాలి.లక్ష్మీ గోవు యొక్క పృష్ఠభాగంలో ఉన్నట్లే ఇతరదేవతలు కూడ గోవు యొక్క వివిధ శారీరక భాగాల్లో వుంటారు.కనుక గోమలానికి విశేషమైన ప్రాముఖ్యం ఉంది. దానినుండి తయారు కాబడే విభూతి సంపదకు చిహ్నం.

లక్ష్మీ ప్రధానంగా ఐదు ప్రదేశాల్లో నివసిస్తుంది.గోవు యొక్క పృష్ఠభాగం,వివాహిత స్త్రీ యొక్క పాపటభాగం,గజం యొక్క కుంభస్థలం,పద్మము, బిల్వదళాలు.

**"వినా భస్మ త్రిపుండ్రేణ వినా**
**రుద్రాక్షమాలయా ! పూజితో పి మహాదేవో**
**నా భీష్ట ఫలదాయక!"**

భస్మం నొసట మూడు రేఖలు ధరింపనిదే రుద్రాక్ష మాలను కంతమున ధరింపనిదే శంకరుని పూజించినను భక్తుల కోరికలు నెరవేరవు.అమరేశ్వరునికి ప్రీతిపాత్రమైన విభూతిని ధరించి అశుతోషుడైన పరమేశ్వరుని కన్నీటి ధార నుండి వెలువడిన రుద్రాక్ష ధారణ చేసి ఎవరైతే శివప్రీతికరమైన పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తారో వారిని అదృష్టం వెన్నంటి ఉంటుందంటారు.విభూతి,భసితరి,భస్మ, క్షారము రక్షక పర్యాయ వాచక పదాలు.ఆణిమ,మహిమ, గరిమ, లఘుము,ప్రాప్తి, ప్రాకమ్యం, ఈశిత్వం, వశిత్వం అనే అష్టసిద్ధులను బాసింపచేస్తుంది. కనుక భసితమైందనీ,పాపాలను భజించడంవల్ల భస్మమైంది. ఆపదల నుండి కాపాడడంవల్ల క్షారమైంది.భూత,ప్రేత పిశాచాది గ్రహ బాధల నుండి సర్వదా రక్షించేది కాబట్టి రక్ష అయ్యింది. 'విభూతి' ని శరీరంపై పూసుకోవటంవల్ల తిర్యక్త్రిపుండ్రం పెట్టుకోవడంవల్ల స్నానం చేసిన ఫలం లభిస్తుందని వేద ప్రమాణముండడంచే సదానొసట విభూతిని ధరించి తీరాలని మనం పూజా కార్యక్రమాలాంటివి చేయకపోయినా నిత్యం విభూతి ధరిస్తే శివపూజతో సమానమని మన శాస్త్రాలు ధృవీకరిస్తున్నాయి.విభూతి ధారణవల్ల అజ్ఞాన స్వరూపమైన అవిద్య పూర్తిగా నశించి విద్యా స్వరూపమైన విజ్ఞానం సులభతరం అవుతుందని శృతులు తెల్పితే విభూతి ధరించేవారు దీర్ఘవ్యాధులు లేకుండా పూర్ణాయుర్దాయ వంతులై జీవించి సునాయాస మరణాన్ని పొందుతారని, దుఃఖాలు,రోగాలు తొలగి శుభాలను కల్గిస్తుందని పురాణాల ద్వారా మనకు విదితవౌతుంది.విభూతి మూడు విధాలు. 'శ్రౌతము' అంటే చెప్పబడిన విధి విధానంతో, అంటే వేదములలో నిర్ణయింపబడినట్లుగా యజ్ఞ యాగాదులు చేసి ఆ హోమాదులవల్ల ఏర్పడిన భస్మం. 'స్మార్తము' అంటే నిత్యాగ్ని హోత్రాదులు చేయగా ఏర్పడిన భస్మం. 'లౌకికము' ఆవు పేడను కాల్చడం ద్వారా తయారైన భస్మము.ఇలా మూడు విధాలైన భస్మములను పవిత్రమైన 'విభూతి' గా భావిస్తారు. వైరాగ్యమునకు, నిర్లిప్తతకు ప్రతీకగా భస్మమును భావించి త్రిపుండ్ర ధారణ చేయుట సర్వోత్తమము.

సర్వసృష్టికి హేతుభూతమైన నిత్యచైతన్య శక్తికి చిహ్నంగా మనం విభూతిధారణ చేస్తాం. ప్రపంచంలో ప్రతివిషయం శివమయమని, అదేమనకు అంతిమలక్ష్యమని విభూతి విశదీ కరిస్తుంది.ఒక వస్తువును కాలిస్తే, అది ముందు నల్లగా మారుతుంది.దానినింకా కాలిస్తే అది తెల్లటి బూడిదగా పరిణమిస్తుంది.దాన్ని ఇంకాకాల్చిన దానిలో మార్పు ఏమీ సంభవించదు.కనుక అన్నిరకాలైన దేహాల యొక్క చరమస్థితి బూడిద మాత్రమే. కనుక భౌతికరంగంలోని విభూతి ఆధ్యాత్మిక రంగంలో శివునితో సామ్యస్థితి కల్గియున్నది.విజ్ఞానమనే అగ్నిగుండంలో మనం ప్రతివస్తువును కాలిస్తే చివరకు మిగిలేది శివుడు లేక పరబ్రహ్మము మాత్రమే.

### శివపంచాక్షరీ స్తోత్రంలో....

**"పంచాక్షరమిదం పుణ్యం యః పఠేచ్ఛివసన్నిధౌ**
**శివలోకమవాప్నోతి శివేన సహ మోదతే**
**ఇతి శ్రీమచ్ఛంకరాచార్యవిరచిత"**
**శివపంచాక్షరీ స్తోత్రం సమాప్తం.**

నాగేంద్రుని హారము వలె ధరించిన,మూడు నేత్రములు కలిగిన,శరీరమంతా భస్మవిలేపనము కలిగిన, మహేశ్వరుడైన,శాశ్వతుడు, శుద్ధమైన వాడు,దిగంబరుడు, 'న' కార రూపుడయిన ఆ శివునికి నా నమస్కారములు.మందాకినీ మొదలగు నదుల జలములతో అర్చించబడి, గంధలేపనము చేయబడి, మందారము మొదలగు బహు సుపుష్పములచే పూజించబడే, నంది మొదలగు ప్రమథ గణములకు అధిపతి అయిన 'మ' కార రూపుడైన శివునికి నా నమస్కారములు.సకల శుభకరుడు, కమలము వంటి గౌరీ దేవి వదనమును వికసింప చేసే సూర్యుడు,దక్ష యజ్ఞము నాశనము చేసిన వాడు,నీలకంఠుడు,వృషభము (ఎద్దు) పతాకముపై చిహ్నముగా కలవాడు, 'శి' కార రూపుడు అయిన శివునికి నా నమస్కారములు.వశిష్ఠుడు,అగస్త్యుడు, గౌతముడు మొదలగు మునీంద్రులచే పూజింపబడిన శిరస్సు (లింగం) కలిగిన, చంద్రుడు,సూర్యుడు,అగ్ని త్రినేత్రములుగా కలిగిన, 'వ'కార రూపుడైన శివునికి నా నమస్కారములు.యక్ష రూపములో ఉన్న,జటా ఝూటములు కలిగిన, పినాకము (అనే ధనుస్సు) చేత కలిగిన,సనాతనుడు (ఆది/అంతము లేని వాడు, అన్నిటికన్నా ముందు వచ్చిన వాడు),దివ్యమైన వాడు,దేవ దేవుడు,దిగంబరుడు, 'య'కార రూపుడు అయిన శివునికి నా నమస్కారములు.

### ఫల శృతి....

శివుని సన్నిధిలో ఈ పంచాక్షరి స్తోత్రమును పఠనం చేసిన వారికి శివలోక ప్రాప్తి,శివుని సహవాసం కలుగును.ఇది శ్రీమచ్ఛంకరాచార్యులు రచించిన పంచాక్షరీ స్తోత్రంలో వివరించబడింది.

డా.ఓర్సు రాయలింగు
9849446027

## శివ మారుతీ గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**నీలగిరి వార్త షాద్ నగర్ ప్రతినిధి 31/12/2025**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ శివ మారుతి గీతా అయ్యప్ప స్వామి దేవాలయంలో 44వ రోజు అయ్యప్ప స్వాములకు కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ విశాల శ్రవణ్ రెడ్డి వివాహ వార్షికోత్సవ సందరరేగా అయ్యప్ప స్వాములకు నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి హాజరయ్యారు, దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,వారి వివాహ వార్షికోత్సవం సందరరేగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ శివ మారుతీ గీతా దేవాలయం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయలు,ప్రతాప్ రెడ్డి, రాయికల్ శ్రీను, శ్రీదర్ రెడ్డి,జంగ నర్సింహులు, రేటికల్ నందీశ్వర్, దాస క ృష?య్య,వెంకటేష్ గౌడ్ స్వామి,కోటిలింగం గౌడ్ స్వామి,మార్గం రాజేష్,,గోలేపు రాఘువేందర్,తొండుపల్లి శ్రీ చరణ్ రెడ్డి,దిలీప్, గంగమోని సత్తయ్య, శ్రీధర్ రెడ్డి,నవీన్, రమేష్, మహేష్ గౌడ్,ప్రకాష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసిన ఆలయ కమిటీ

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

132 - జీడిమెట్ల డివిజన్ పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామారం చిత్తారమ్మ దేవాలయం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి జనవరి 23 నుంచి నిర్వహించే చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా జాతర సమయంలో గుడి ఆవరణలో వీధి దీపాలతో పాటు ఫ్లడ్ లైట్ ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా అంటువ్యాధులు ప్రబలకుండా గేమాక్సిన్ పౌడర్ చెల్లించడంతోపాటు భక్తులకు వాటర్ ట్యాంకర్లతో మంచినీటిని అందించేలా ఏర్పాట్లు కల్పించాలన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద జాతర్లలో చిత్తారమ్మ దేవాలయం జాతర ఒకటని, ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జాతరను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేద్దామని, త్వరలోనే అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతర విజయవంతంకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి జాతరను జయప్రదం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కమిటీ సభ్యులు నరసింహ, కూన హరి గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, మాజీ పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసాగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నూతన సంవత్సర వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

.నల్లగండ్ల తెలాపూర్ ప్రాంతాల్లో ఐ ఐ టీ – జె ఈ ఈ, నీట్ ఫౌండేషన్ తయారీలో ప్రముఖ సంస్థగా పేరొందిన విద్యాసాగర్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎక్స లెన్స్ నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించింది. ఈ సందరరేగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో జనవరిలో జరగనున్న ఐ ఐ టీ –జె ఈ ఈ పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహక సందేశాలు అందించారు. విద్యార్థుల సిద్ధతపై యాజమాన్యం పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ, వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపింది. అదేవిధంగా, విద్యాసాగర్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎక్స లెన్స్ ఒక ఆశాజనకమైన , అభివ ృద్ధి చెందుతున్న జూనియర్ కాలేజీ గా ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ జూనియర్ కాలేజీ లో ఎంపీసీ, బైపీసీ, ఏం ఈ సి, సి ఈ సి కోర్సులు అందుబాటులో ఉండనున్నాయని, బలమైన అకడమిక్ ఫౌండేషన్, కాన్సెప్చ్యువల్ క్లారిటీ, కాంపిటీటివ్ ఎక్సమ్ ప్రేపరషన్ పై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని తెలిపారు. అదనంగా, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించనున్నట్లు ప్రకటిస్తూ, విద్యా ప్రతిభను ప్రోత్సహించడం, అర్హులైన విద్యార్థులను ఆదుకోవడమే సంస్థ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమం నాణ్యమైన విద్య, సమగ్ర అభివ ృద్ధి, భవిష్యత్తు విజయవంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సానుకూల వాతావరణంలో ముగిసింది.




## నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన మున్నూరు కాపు సంఘం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**


మల్కాజ్గిరి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం మిర్జాల్‌గూడ లో గల ఎస్వీ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధి ఆదం విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆదం విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మల్కాజ్గిరి అధ్యక్షులు గుండా నిరంజన్, ప్రధాన కార్యదర్శి శశాంక్, రాములు, జ్ఞానేశ్వర్, మల్లికార్జున్, తోట క ృష? ,సిరిగిరి రాజు, శ్రీకాంత్, రఘువీర్, నరేష్, గుండా నరేందర్, శశికాంత్, మధు, హరీష్ ,కిషోర్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఊయల కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రామచందర్ సోదరుడు తాండ్ర మహిపాల్ గౌడ్ కుమారుడి ఊయల కార్యక్రమం హెచ్ఎమ్‌టీ స్వర?పురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సంప్రదాయ పద్ధతుల్లో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ , సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్ , పల్లె మురళి లు హాజరై తాండ్ర మహిపాల్ గౌడ్ కుమారుడి కి ఆశీర్వచనాలు అందజేశారు.అలాగే కుటుంబ సభ్యులు రాంచందర్ గౌడ్ , శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, రమేష్, బాబు రావు, రత్నాచారి, సాయి తదితరులు కార్యక్రమం కు పెద్ద సంఖ్యలో హాజరైన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శిశువుకు దీరాయుష్షు, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.



## నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

### - సామాజిక కార్యకర్త నీల రవీందర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

“పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. ఈ ఏడాది మీకు అంతా మంచే జరగాలని ఆశిస్తున్నాను. హ్యాపీ న్యూ ఇయర్ 2026!”“గెలుపు మీ చిరునామా కావాలి, సంతోషం మీ ఇంటి పేరు కావాలి. ఈ 2026 మీకు అప్రతిహతమైన విజయాలను అందించాలని మన సూార్తిగా కోరుకుంటున్నాను.” మానవసేవయే మాధ వసేవ ఈ కొత్త సంవత్సరంలో తమకు తోచిన సామాజిక కార్యక్రమాల్లో అందరూ భాగం పంచుకోవాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు.



## ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె. ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రసాద్ టీం సభ్యుల సహకారంతో గత 20సంవత్సరాలలో మి యాపూర్ డివిజన్ ప్రజలకి యెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు నాకు ప్రత్య క్షంగా గాని పరోక్షంగా గాని సహకరి ంచినం దుకు అందరికీ పేరు పేరున హ ృదయ పూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రసాద్స్ ఫౌండేషన్ తరపున చైర్మెన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మన మందరం నూతన ఉత్సాహం తో మియాపూర్ డివిజన్ లొ మరిన్ని మంచిపనులతో, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మీ సహకారం కావాలి అని రాబోయే రోజులలో మీ అందరితో కలిసి మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కల్పించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వైస్ చైర్మెన్ అయాజ్ అహ్మద్ ఖాన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నూతన సంవత్సర సందరరేగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ ప్రజలకు,పాత్రికేయులకు, ప్రభుత్వ అధికారులకి, అనధికారులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలకి అందుబాటులో ఉండి పాలకులు సేవకులు గా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు చేపట్టే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అని తెలుపుతూ ఆయన ఈ సందరరేగా సి ఎం రేవంత్ రెడ్డి , మంత్రి వర్గం కు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నారని ఈ సందరరేగా వారికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## పేదలకువరం కల్యాణ లక్ష్మి పథకం

### - రేపల్లెవాడ సర్పంచ్ వనిత సాయిరాం
### - రేపల్లెవాడలో చెక్కు పంపిణీ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రేపల్లెవాడ గ్రామ సర్పంచ్ వనితా సాయిరాం అన్నారు. బుధవారం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు నాయి కోటి బాలమణికి కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పిట్ల యాదయ్య, గ్రామ సెక్రటరీ రాధిక, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. తమ కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వానికి మరియు సహకరించిన ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు క ృతజ్ఞతలు తెలిపారు.



## ముదిరాజ్ మహాసభ అదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా కంచం లక్ష్మణ్ నియామకం

**జన్నారం 31 డిసెంబర్ నీలగిరి వార్త**

బుధవారంహైదరాబాద్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యాలయంలోముదిరాజ్ మహాసభ ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం (యూత్ జిల్లా) అధ్యక్షులు గా కంచం లక్ష్మన్ ను నియమిస్తూ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూఈ అవకాశం ఇచ్చిన యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరాగోని రాజు ముదిరాజ్ కు రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలెంద్ర శివయ్య కి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మద్దెల సంతోష్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కి, అఖిల భారత కొలి సమాజ్ ఉప అధ్యక్షులు భోజ్జా నారాయణ ముదిరాజ్ కి ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షులు ధరవేణి రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దర్శ రవి ము దిరాజ్ ల కు పట్టణ ముదిరాజ్ నాయకులకు, జిల్లా ముదిరాజ్ నాయకుల కు ధన్యవాదములు తెలియ చేశారు. ముదిరాజుల అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా నిర్విరామముగా కృషి చేస్తానని తెలిపారు.

# వాయిస్ -4 ఎన్జీవో సంస్థ బాలికలకు అవగాహన

- గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పది రోజులుగా అవగాహన
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు
- ప్రతిభ ప్రతిభావంతులుగా బాలికలు ఎదగాలి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాయిస్ -4 అనే హైదరాబాద్ ఎన్జీవో సంస్థ విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ కోసం పాఠశాలలో 10 రోజులుగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు గత మూడు నెలల క్రితమే పరిచయ్ ఆమె కార్యక్రమాన్ని నిర్వహించి ప్రస్తుతం దిశ అనే అవగాహన కార్యక్రమాన్ని గత పది రోజులుగా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్జీవో సంస్థ నుండి ఫీల్ కోఆర్డినేటర్ మంజు కౌన్సిలర్ గా లైకా శ్రుతి ప్రవళిక లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళిక ఆరోగ్యం జీవిత లక్ష్యాలు ఉద్యోగ అవకాశాలు ఉమెన్ ఎంపవర్మెంట్ డిజిటల్ విద్యార్థులు ఎదుర్కొని సాధించే లక్ష్యాలను ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు భవిష్యత్తులో వారు అనుకునే లక్ష్యం దిశగా ఓ ప్రణాళిక బద్ధంగా పయనించాలని ఎన్ని వనదురుకులు ఎదురైన వారు అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ముందడుగు వేయాలని ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించారు.



అనంతరం ఈ అవగాహన కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఈ కార్యక్రమం ద్వారా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ రెబక చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ రెబకా మాట్లాడుతూ విద్యార్థులు వసతి గృహాలలో ఒంటరితనాన్ని అలవర్చుకోకుండా తోటి విద్యార్థులతో స్నేహభావంగా ఉంటూ వసతి గృహమే కుటుంబంగా అక్కడి వారంతా వారి కుటుంబ సభ్యులుగా మెలగాలని ఎలాంటి సమస్య వచ్చిన వాటిని దాటి ఉక్కు మహిళలుగా రాణించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ పద్మ వార్డెన్ శేఖర్ రెడ్డి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టు తాండ సర్పంచ్ ను సన్మానించిన ఎంపీడీవో

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తాండ సర్పంచ్ నేనావత్ గీత జై లాల్ నాయక్ ను ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో విజయలక్ష్మి శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలాల వారిగా నూతన సర్పంచుల పరిచయ వేదిక కార్యక్రమం బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది .ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచులను పరిచయం చేసుకొని వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పి ఆర్ ఏ ఈ శంకర్, ఎంపీ ఓ ఏపీఎం ఎంపీడీవో కార్యాలయ అధికారులు గ్రామ కార్యదర్శి కీర్తి తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

- కలెక్టర్ కు వినతిపత్రం లలందజేసిన
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష? మాదిగ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కోదాడలో దళితుడు మాదిగ కులానికి చెందిన కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష? మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మృతి కి కారణమయిన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయం నందు కలిసి కర్ల రాజేష్ మృతికి కారణమయిన చిలుకూరు ఎస్సై పై చర్యలు చేపట్టాలని, రాజేష్ మృత దేహానికి రిపోస్ట్ మార్టం చేయాలని చేయాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చిలుకూరు ఎస్సై ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. మృతికి కారకుడైన చిలుకూరు ఎస్సై గా పనిచేసిన సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని, కారకులైన సిఐ, డిఎస్పీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి నెల 10 వ తేదిన కోదాడ లో కర్ల రాజేష్ సంతాపసభ నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు, సామాజిక న్యాయం కోరే ప్రజాసంఘాలతో తమ పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు. కర్ల రాజేష్ నవంబర్ 16న మృతి చెందాడని డిసెంబర్ 31






వరకు కూడా కుట్రలు చేసి కేసును కనుమరుగు చేసేలా జై భీమ్ సినిమా కథ మాదిరిగా పోలీసుల వ్యవహార శైలి వుందని అన్నారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బోడ సునీల్ మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లపట్ల కృష? మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు దున్న శ్యామ్ బట్టు గోపి మాదిగ న్యాయవాదులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లయ్య మాదిగ, దాసరి వెంకన్న మాదిగ ములకలపల్లి మల్లేష్ మాదిగ, గ్యార కనకయ్య మాదిగచింత సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మండల సర్పంచులను సన్మానించిన మండల పరిషత్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులను దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయ వేదిక కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారితో పరిచయం కార్యక్రమం అనంతరం మండల సర్పంచులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి మండలంలోని అధికారులను పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ,ఎం పీ ఓ సాగర్ ,ఏపీఓ ఏర్నియా, పి ఆర్ ఏ ఈ శంకర్ సీనియర్ అసిస్టెంట్ లతీఫ్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా కలెక్టర్ నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బడుగు చంద్రశేఖర్ ను మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ జైలాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నలగొండ జిల్లా కలెక్టర్ అన్ని రంగాలలో విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## కొత్త సంవత్సరానికి స్వాగతం.. అడుగడుగున ముమ్మరంగ పోలీసుల తనిఖీలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో కొత్త సంవత్సరం రాబోతున్న నేపథ్యంలో పట్టణ పోలీసులు అడుగడుగునా తనిఖీలను ముమ్మరం చేశారు. బుధవారం దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సినిమా థియేటర్లు షాపింగ్ మాల్స్ బస్టాండు లాడ్జీలు వంటి రద్దీ ప్రాంతాలను క్షుణ?ంగా సిబ్బందితో తనిఖీ చేశారు. అర్ధరాత్రి వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర ఆహ్వానం మేర ఎలాంటి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలలోఎస్ఐ నారాయణరెడ్డి హెూలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొలుముంతల్ మంత్ర్యా తండా లలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ రామావత్ సరస్వతి

దేవరకొండ నీలగిరి వార్త

కొలుముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ తీతోపాటు గ్రామపంచాయతీ పరిధిలోగల మంత్రా తండాలలో కొలుముంతల పహాడ్ సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నాణ్యతలేని నాసిరకమైన బతకమ్మ చీరలను అందించి ఆడపడుచుల మనోభావాలను దెబ్బతీసింది అని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టింటికి వచ్చిన ఆడపిల్లకు సారే తోపాటు చీరను ఏవిధంగా అయితే అందిస్తారో అదేవిధంగా చక్కనైన చీరను అందించారని తెలిపారు. గ్రామ తండాల ప్రజలు ఇందిరమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డుపల్లి మల్లయ్య, వాసుల సాలయ్య, రామావత్ సీతారాం, వి ఏ వో శ్రీరాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# తెలుగుపల్లి సర్పంచ్ ను సన్మానించిన ఎంపీడీవో

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని తెలుగు పల్లి సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు ను దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో శాలువ తో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . మండలాల వారిగా నూతన సర్పంచుల పరిచయ వేదిక కార్యక్రమం బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది .ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచులను పరిచయం చేసుకొని వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పి ఆర్ ఏ ఈ శంకర్, ఎంపీ ఓ ఏపీఎం ఎంపీడీవో కార్యాలయ అధికారులు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యతకు, రుచులకు చిరునామా రెడ్ బకెట్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఘుమఘుమలాడే రుచులతో బిర్యానీ ప్రియులకు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అతి తక్కువ ధరల కి రెడ్ బకెట్ బిర్యానీ బంపర్ ఆఫర్లు ప్రకటించింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ రెడ్డి బేకరీ ఐస్ హబ్ పక్కన అట్టహాసంగా రెడ్ బకెట్ ఎసి రెస్టారెంట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని బుడిగే శ్రీనివాస్ మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా రెడ్ బకెట్ బిర్యాని ప్రారంభమై భోజన ప్రియులను ఎంతో ఆకట్టుకుంది అని అన్నారు. నాణ్యత రుచి అందిస్తూ జిల్లా ప్రజలను ఇప్పటికే ఆకర్షించిందని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా పార్సిల్లకే పరిమితమైన రెడ్ బకెట్, ప్రజల మన్ననలు పొంది ప్రజల ఆశీస్సులతో నూతన రెస్టారెంట్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా బిర్యాని ప్రియుల కోసం పలు రకాల ఆఫర్లు అందిస్తున్నామని ఈ ఆఫర్ కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కావున భోజనం ప్రియులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్ ,బషీర్, భరత్, వంశీ, మల్లేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.





# 18 వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో నిరుపేదలకు దుప్పట్లో పంపిణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నూతన సంవత్సరం సందరరేగా 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో మెడికల్ ఆఫీసర్ మోహన్ రావు ఆధ్వర్యంలో నిరుపేదలకు వ ృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయుచున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీసాల ప్రకాష్ విచ్చేసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ రవి. డాక్టర్ తిలక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్ అధ్యక్షులు రాధాక ృష?.ప్రదీప్. సత్యనారాయణ,యాకోబు, సన్నీ కుమార్, రాజు, రవి .తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ కళాశాల క్రికెట్ పోటీల్లో వాగ్దేవి డిగ్రీ కళాశాల రన్నర్స్-అప్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 11 కళాశాలల జట్లు పాల్గొనగా, వాగ్దేవి డిగ్రీ కళాశాల జట్టు రన్నర్స్–అప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఫైనల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం జట్టు విజేతగా నిలిచింది.పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, విజయాన్ని సాధించాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, క్రీడాసూర్తేని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కేయూ క్రీడా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, ఉదయభాను పాల్గొని క్రీడలను సానుకూల దృక్పథంతో తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అలాగే క్రీడా విభాగం అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కుమార్, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కొత్తదనం

ప్రతి ఉదయం ఉదయిస్తున్న సూర్యుడే
ప్రతి సాయంత్రం అస్తమిస్తున్న సూర్యుడే
కాలచక్ర గమనంలో మారుతున్న కాలం
అయినా ఏదో తెలియని కొత్తదనం

కురుస్తున్న వర్షం ఉరుముతున్న ఉరుములు
చినుకు చినుకు ఏకమై నదీనదుల పరవళ్ళు
కడలిలో కలిసిపోయి కోల్పోతున్న తీయదనం
అయినా ఏదో తెలియని కొత్తదనం

ప్రతి ఏటా గోడకు దిగొట్టిన క్యాలెండరే
ఏటేటా అంకె మార్చుకుంటున్న క్యాలెండరే
ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న రోజులు
అయినా ఏదో తెలియని కొత్తదనం

ఐదేళ్లకోసారి వచ్చిపోతున్న ఎన్నికలు
ఏటేటా వచ్చి పోతున్న కొత్త సంవత్సరం
పాలకులెవరైనా పారిస్తున్నది నెత్తుటేరులే
అయినా ఏదో తెలియని కొత్తదనం

తరగతి గదిలో గురువుల బోధనలు
విశ్వవ్యాప్తమైన విశ్వవిద్యాలయాల విజ్ఞానం
ఏటా జూనియర్లకు స్వాగతం సీనియర్లకు వీడ్కోలు
అయినా ఏదో తెలియని కొత్తదనం

కెసీ నరసయ్య

9951260316

# వైద్యులు సమయ పాలన పాటించాలి జిల్లా కలెక్టర్ కోయ హర్ష

పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 31,నీలగిరి వార్త

వైద్యులు సమయ పాలన తప్పనిసరిగా పాటిస్తూ విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు. రామగుండం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయానికి హాజరై రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ యూనిట్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్‌లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు.

# జనవరి 2 న వరంగల్ ఉమ్మడి జిల్లల అర్చక ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయండి

- తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ ఉపాధ్యక్షుడు టక్కర్సు సత్యం.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

అర్చక ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 2వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం మడికొండ లోని శ్రీ రాజా రాజేశ్వర కళ్యాణ మండపం ఈనాడు ఆఫీసు పక్కన ఏర్పాటు చేయడం జరిగింది.కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ, ములుగు భూపాలపల్లి మహబూబాబాద్ జిల్లాలోని 6ఏ 6బి 6సి దేవాలయంలో పని చేస్తున్న గ్రాంట్ ఇన్ ఎయిడ్, తాత్కాలిక ఔట్ సోర్స్ వేతనం తో పని చేస్తున్న అర్చక ఉద్యోగ సోదరులు అందరూ విధిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ లో ఏసీ ఆఫీసు నుండి కమీషనర్ ఆఫీసు లో పని చేస్తున్న అర్చక ఉద్యోగులకు ట్రెస్సరీ వేతనం ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలు అన్ని పొందుతున్నారు.కానీ అర్చక ఉద్యోగులకు మాత్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా కొంత మందికి దేవాలయం నుండి కొంతమందికి చాలి చాలని వేతనాలను చెల్లిస్తున్నారు. దేవాలయం లో పని చేస్తున్న అర్చక ఉద్యోగులకు హెల్త్ కార్డ్ గాని పెన్షన్ గాని చెల్లించటం లేదు. దేవాలయంలో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న అర్చక ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలని కోరారు. దేవాదాయ శాఖ లో పలు రకాల వేతన విధానాలు ఉన్నాయని వాటిని సవరించి నూతన దేవాదాయ శాఖ చట్టం ను రూపొందించి ఒకే శాఖ ఒకే వేతన విధానం ఉండాలని ఈ సందరరేగా టక్కర్సు సత్యం కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు నరేష్ శర్మ,అభిలాష్ శర్మ,సిబ్బంది రణధీర్, అనీల్, శ్రీదేవి ,సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మడికొండ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన

## - సెంట్రల్ జోన్ ధార కవిత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం రోజున వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత మడికొండ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ అయినా %ూ%. కిషన్ ఏసిపి కాజీపేట్ %జూ%. ప్రశాంత్ రెడ్డి డీసీపీ గౌరవ సూచకంగా పూల మొక్కను అందించి లోపలికి ఆహ్వానించిన పిదప స్టానిక పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించడం జరిగింది. అనంతరం స్థానికపోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేసిన తర్వాత స్టేషన్ పరిసరాలను గుర్తించి మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ కాజీపేట్ ఏసిపి ఆధ్వర్యంలో మామిడి చెట్టును నాటడం జరిగింది. అనంతరం స్టేషన్లో ఉన్న అన్ని గదులను పరిసరాలను శుభ్రంగా ఉన్నాయా లేదా అని ప్రత్యక్షంగా చూసిన తర్వాత స్టేషన్ కి సంబంధించిన గత మూడు సంవత్సరాల నేరాలకు సంబంధించి న వివరాలు తీసుకుని వాటిని తగ్గించడం కోసం తీసుకున్న చర్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, నివారణ కోసం తీసుకున్న చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మీటింగ్ అనంతరం మడికొండ పోలీస్ సిబ్బంది అందరితో మాట్లాడి సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతధికారుల ద ృష్టికి తీసుకుని రావాలని సమాజంలో పోలీస్ యొక్క ఇమేజ్ పెరగడం లో గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే సిబ్బంది పాత్ర ముఖ్యమైనదని నిత్యం శాంతి భద్రతలను కాపాడుకుంటు ప్రజలకు అందుబాటులో ఉండాలని చిన్న సమస్య అయినా దానికి వెంటనే ప్రతిస్పందించి సమస్యలను పరిష్కరించాలని నేర నియంత్రణ చేయాలనీ రౌడీ షీటర్స్ సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తుల మీద నిరంతరం నిఘా ఉంచాలని వారి జీవన విధానం ఎలా ఉంది నేరాలకు మళ్ళీ పాల్పడుతున్నారా లేదా అని గుర్తించాలని మహిళలు, పిల్లలు, వ ృద్ధులు స్టేషన్ కు వచ్చినప్పుడు వారి సమస్యలకు అత్యంత ముఖ్యమైనవని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. అంతేకాకుండా సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల కుటుంబ విషయాలలో శ్రద్ద పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాజీపేట్ ఏసిపి %ూ%. ప్రశాంత్ రెడ్డి , ఇన్స్పెక్టర్ %ూ%. కిషన్ %ూ×% లు రాజబాబు, రాజ్ కుమార్, రామ్ మోహన్ మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రైస్తవ పాస్టర్ పాస్టరమ్మలకి నూతన వస్త్రములు బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.- ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం మండిబజార్ నిజాంపుర లోని సెంటెనరి ట్రినీటి బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 300 మంది పాస్టర్స్ పాస్టరమ్మ లకీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వారి తల్లి దండ్రులైన కీ,శే వద్దిరాజు నారాయణ వెంకటనరసమ్మ జ్ఞాపకార్థం క్రిస్మస్ రాబోయే నూతన సంవత్సరం సందరరేగా నూతన వస్త్రములను కానుకగా అందివ్వడం జరిగింది వారి వ్యక్తిగత సహాయకులు వీణవెంక కిరణ్ కుమార్ చే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ మా కుటుంబ పెద్దగా వద్దిరాజు రవిచంద్ర ప్రతి సంవత్సరం మాతోపాటు ఎంతో మంది బీద కుటుంబాలకి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం వారి సేవలకు దాత ృత హ ృదయానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు, వరంగల్ క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెవ" గంధం అరుణ్ జేమ్స్, చైర్మన్ సరిగోమ్ముల దీన్ దయాల్. వైస్ చైర్మన్ ఎమ్మెస్ రాజు పాస్టర్, ఎమ్మెస్ శామ్యూల్, స్థానిక సంఘ కాపరి డాక్టర్ బి వినయ్ కుమార్ స్థానిక పాస్టర్స్ అబ్రహం. వస్కూల వివేక్. జేమ్స్ ఎవరైజర్. రాజు. ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నిజాంపూర్ చర్చ్ ప్రెసిడెంట్ పీకే విజయ్ కుమార్, జేజే విల్సన్, పెన్ను శ్రీనివాస్ రవిచంద్ర యువసేన సభ్యులు సిరిమల్ల కిరణ్, ఎండి షారుక్, నాగపురి రమేష్, నన్నవరపు సందీప్, ఏరుకొండ వినయ్, సమీర్, మహమ్మద్ సుభాన్ పాషా, మహమ్మద్ అజారుద్దీన్, మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాస్టర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సంఘాలది 'కపట నాటకం'.. సర్కార్‌ది 'స్నేహ హస్తం'

- పదేళ్లు నిద్రపోయిన సంఘాలే..
- నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయి.
- ఆ ఆందోళనల వెనుక ఉన్నది జర్నలిస్టుల సంక్షేమం కాదు స్వార్థ రాజకీయమే.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది జర్నలిస్టు ఫ్రెండ్లీ విధానం:
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టీకరణ కమిషనర్‌తో భేటీలో సమస్యల పరిష్కారంపై హామీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదు.. దశాబ్దాలుగా వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమే. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల పట్ల అత్యంత సానుకూలంగా ఉంది" అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టం చేసింది.మంగళవారం సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన అనంతరం టి.ఎస్.జే.యు. నాయకులు మాట్లాడుతూ , సంఘాల మోసాన్ని నమ్మొద్దు: "గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పడుతున్నా, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయి. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలే. ఇప్పుడు జర్నలిస్టులు తిరగబడేసరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాయి. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలి" అని టి.ఎస్.జే.యు. హెచ్చరించింది.ప్రభుత్వం సానుకూలం – కమిషనర్ భరోసా: "జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందన చాలా సానుకూలంగా ఉంది. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు" అని తెలిపారు.చర్చల్లోని ముఖ్యాంశాలు – విజయాలు ఇన్సూరెన్స్ పక్కా జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణగా నిలిచే 'గ్రూప్ ఇన్సూరెన్స్' పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలోనే దీనిపై నిర?యం వెలువడుతుందని తెలిపారు.డెస్క్ జర్నలిస్టులకు గుర్తింపు క్షేత్రస్థాయి జర్నలిస్టులతో సమానంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వ పథకాలు, అక్రిడిటేషన్ వర్తింపజేసేలా జీవోలో మార్పులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.చిన్న పత్రికలకు న్యాయం గతంలో మాదిరిగా కాకుండా, చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ ప్రక్రియను సరళతరం చేసి, వాటికి అండగా ఉంటామని ప్రభుత్వం చెప్పినట్లు వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంది: కొన్ని సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతని.. త్వరలోనే అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని టి.ఎస్.జే.యు. ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గ నైజింగ్ సెక్రటరీ క్రాంతి తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ కారు దిగి కాంగ్రెస్ బాట!

- ఎన్నికలు ముగిసినా ఆగని చేరికల జోరు
హస్తం గూటికి 45 కుటుంబాలు
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక

**ఖమ్మం (కూసుమంచి), నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 31:**

పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినా బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నేతలే గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ బారి నాగేశ్వరరావు తమ అనుచర వర్గంతో కలిసి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ బాట పట్టారు. ప్రధాన నేతల మూకుమ్మడి వలస కంచర్ల జీవన్ రెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీరాముల రాము, మల్లెబోయిన వీరభద్రం, పడిశాల మహేష్ సహా దాదాపు 45 కుటుంబాలు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామంలో ఆ పార్టీకి వెన్నెముకగా ఉన్న నేతలే ఒక్కసారిగా పార్టీ వీడటంతో జుజ్జులరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే తమను కాంగ్రెస్ వైపు నడిపించాయని ఈ సందర్భంగా పడిశాల గోపి, నాగేశ్వరరావు పేర్కొన్నారు. "ప్రజల పక్షాన నిలిచే నాయకత్వమే మాకు ముఖ్యం.. అందుకే కాంగ్రెస్‌లో చేరాం" అని వారు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పట్టున్న నాయకులు హస్తం గూటికి చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.



# మేడారం పోలీస్ స్టేషన్ ప్రారంభించిన - మంత్రి సీతక్క

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం ములుగు జిల్లా మేడారంలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పోలీసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- కల్లూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం(కల్లూరు), నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ -31:**

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష?పురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సంవత్సరంలో తీపి కబురు చెబుతాం

- రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి
- పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు
- టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 31:**

కొత్త సంవత్సరంలో జర్నలిస్టులకు తీపి కబురు చెబుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం జర్నలిస్టులు అందరికీ సుఖ సంతోషాలతో పాటు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, హరీష్ శ్రీధర్ శర్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,పానకాలు, మెట్రో వెంకట రెడ్డి నల్లమోతు శ్రీనివాస్ యాదగిరి రవీందర్ ఉల్లోజు రమేష్ పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచ్ నాగార్జునకు ఘన సత్కారం

- శాలువా, మెమెంటోతో అభినందించిన మంత్రి పొంగులేటి
- ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులకు సత్కారం
- నూతి సత్యనారాయణతో పాటు పలువురి ప్రముఖుల అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 31:**

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమల పాలెం మండలాల పరిధిలోని గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు బుధవారం స్థానిక ఎస్సార్ గార్డెన్లో హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జునరావును రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నీతి సత్యనారాయణతో కలిసి శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ ను వార్డు సభ్యులను వారు సత్కరించారు. సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలోనే అత్యధిక మెజారిటీ సాధించిన నాగార్జునను వారు అభినందించారు.



# నగరంలో సర్కస్ ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని ఇస్లామీయ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం గ్రేట్ రాజ్ కమల్ సర్కస్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ చే ప్రారంభం చేశారు, ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగ సెలవుల్లో పిల్లలు పెద్దలు అందరూ సర్కస్ చూసి ఆనందాన్ని ఆహ్లాదాన్ని మానసిక ఉల్లాసాన్ని పొందాలని, అలాగే అంతరించి పోతున్న సర్కస్ కళను సర్కస్ కళాకారులను రక్షించాలని కోరారు .ఆర్గనైజర్ తయ్యబ్ అస్లాం మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన సర్కస్ విన్యాసాలు జోకర్ విన్యాసాలతొ వరంగల్ జిల్లా ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు 50 ఫీట్ల ఎత్తులో జూలా కొట్టడం, మోటార్ సైకిల్ల జుంపింగ్, క్యాండిల్ బ్యాలెన్స్, రింగ్ డాన్స్, అరేబియన్ ఫైర్ డాన్స్,మణిపూరి కళాకారులచే కత్తుల విన్యాసాలు, స్టిక్ జగిలింగ్, వెయిట్ లిఫ్టింగ్, నవారు పట్టి తో బ్యాలెన్స్ తదితర విన్యాసాలు ఉంటాయని చెప్పారు. ప్రతిరోజూ 3ఆటలు ప్రదర్శనలు 40 రోజుల పాటు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్ సంతోష్ షిండే, శ్రీకాంత్, మేనేజర్ ఫిరోజ్ అలీ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల సతీష్ ,మండల సురేష్ , స్థానిక మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, వహీద్ గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు - మంత్రి తుమ్మల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 31:**

ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు నూతన సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.



# జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర - శుభాకాంక్షలు


**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో వరంగల్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# 13 మంది పోలీస్ అధికారులకు ప్రటించిన పతకాలు రాష్ట్ర ప్రభుత్వం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**





వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. టాస్క్ ఫోర్స్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ కు మహోన్నత సేవా పతకాన్ని ప్రకటించగా, క్రైమ్ ఏసిపి సదయ్య,ఏ. ఎస్.ఐ వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కు ఉత్తమ సేవా పతకాలకు ఎంపిక కాగా, సేవా పతకాలకు మరో తొమ్మిది మంది అధికారులు ఎంపికైనారు. ఎంపికైన వారిలో ఎస్. ఐ కనక చంద్రం,ఏ. ఎస్. ఐలు జయదేవ్,పాపయ్య, చేరాలు,అర్జున్,హెడ్ కానిస్టేబుళ్ళు అమీర్ పాషా,నర్సింగరావు,శ్యామ్ సుందర్ రెడ్డి,స్వర? లత వున్నారు. ఈ సందర్భంగా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులను సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన పద్మశాలి నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి అధ్యక్షులు శ్రీ సిరిగాద లక్ష్మీనరసింలు సమక్షంలో 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాట్లు జరిగినవి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరి గాద లక్ష్మీనరసింహులు ,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు విద్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం, కోశాధికారి గూడ రామక ృష? ఉపాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్, ఎల్లారెడ్డి పట్టణ పాండి పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి కార్యవర్గము, మహిళా కార్యవర్గము అధ్యక్షులు నామ విజయలక్ష్మి, తమ్మల లాస్య, గూడ మానస, మ్యాతరి సుజాత పాటు ఎల్లారెడ్డి మండల పద్మశాలి కార్యవర్గం పాల్గొనడం జరిగినది.



# బాధితులను పరామర్శించిన - మాజీ శాసనసభ్యులు

## - జాజాల సురేందర్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎల్లారెడ్డి మండల సోమార్ పెట్ గ్రామ దురెటనలో తీవ్రంగా గాయపడిన గంజి భారతి గారికి యశోద ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్న విషయం అందరికీ విధితమే.. నేడు ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ యశోద ఆసుపత్రికి వెళ్లి భారతి గారిని కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి వైద్యులతో మాట్లాడగా భారతి గారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని ఆమె త్వరలోనే కోలుకుంటారని తెలిపారు. ఆమె చికిత్స కోసం ఎంతో సహాయ సహకారాలు అందించిన గౌరవ కేటీఆర్ కి మరియు మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి లో కోలుకున్న భారతి ని చూసి వారి కుటుంబ సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.









## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఆగని సంక్షేమ జాతర: ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చొరవతో ఇంటింటికీ పథకాలు

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి.**

అభివృద్ధి పథంలో మల్లయ్యపల్లి: ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మార్గదర్శకత్వంలో పాలకవర్గ నిర?యాలు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమర్థవంతమైన మార్గదర్శ కత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలు అభివ ృద్ధి బాట పడుతున్నాయి. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశం గ్రామ అభివ ృద్ధికి దిక్సూచిగా నిలిచింది.

**కీలక అంశాలు:**

అభివ ృద్ధిపై సమీక్ష: సర్పంచ్ లక్ష్మీ మైసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామంలోని సమస్యల పరిష్కారానికి, ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగాలని నిర?యించారు. సంక్షేమ ఫలాలు: అర్హులైన వారికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడంతో పాటు, గ్రామంలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను మరియు ఉపాధ్యాయులను సన్మానిం చారు. కార్యకర్తల ఉత్సాహం: ఎమ్మెల్యే నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాల అభివ ృద్ధిని పర్యవేక్షించడం పట్ల పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.







# కామారెడ్డి ఆధ్యాత్మిక చైతన్యానికి నిలయం - వైశ్య గురు పీఠాధిపతులు శ్రీ శ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ

**నీలగిరివార్త కామారెడ్డిప్రతినిధి**

పట్టణంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న త ృతీయ పుష్కర మహాకుంభాభిషేక మహెూత్సవాలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఈ వేడుకలకు వారణాసి మరియు హాలదీపుర వైశ్య గురు మఠం పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ వామనాశ్రమ మహాస్వామిజీ విచ్చేసి భక్తులకు కనువిందు చేశారు.ఆధ్యాత్మిక కేంద్రంగా కామారెడ్డిఈ సందరరేగా నిర్వ హించిన సభలో స్వామిజీ అనుగ్రహ భాషణం చేస్తూ, "వైశ్య ఆధ్యాత్మిక ప్రపం చానికి కామారెడ్డి ఒక ముఖ్య కేంద్రంగా విరాజిల్లుతోంది" అని కొనియాడారు. ఇక్కడి భక్తుల అంకితభావం, ధర్మం పట్ల వారికి ఉన్న నిబద్ధత అభినందనీయమని వారు పేర్కొన్నారు.

**నూతన కార్యవర్గానికి ఆశీస్సులు**

ఈ కార్యక్రమం మొగిలిపల్లి భూమేష్ గుప్త మరియు వారి నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులను స్వామిజీ ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని నారాయణ స్మరణ పూర్వక ఆశీర్వచనాలు అందజేశారు.

**కార్యక్రమ విశేషాలు:**

-అయ్యప్ప అనుగ్రహం: స్వామిజీ స్వయ ంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తజన సందోహం:**

కుంభాభిషేక మహెూత్సవానికి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



**-ఘన స్వాగతం:**

మొగిలిపల్లి భూమేష్ గుప్త బ ృందం స్వామివారికి పండిత మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా స్వాగతం పలికి పీఠాధి పతుల ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైశ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరి యు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పునీతులయ్యారు.

# వేములవాడలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బ్రోచర్ విడుదల

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పాల్గొననున్న క్రీడాకారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్ట ణంలో నిర్వహించబోయే ఒ కినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీల బ్రోచర్ విడు దల కార్యక్రమం వేములవాడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధ వారం నిర్వహించారు ఈ సందరరేగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరాటే పోటీల బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రహీత అవధూత రజినీకాంత్ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, నిర్వాహకులు అబ్దుల్ మన్నన్, సీనియర్ జర్నలిస్ట్ లాయక్ పాషా, అకాడమీ సీనియర్ బ్లాక్ బెల్ట్ లు గ్రహీతలు మంగళగిరి శ్రీనివాస్, దండు గల తిరుపతి, శంకర్, లోలోపు రాజు, మానపాటి తిరుపతి, కనకరపు



రాజశేఖర్, కావ్య, ఫర్హాన్ అబ్బాసి, బోడుగే శ్యాం కుమార్ పాల్గొన్నారు.ఇట్టి పోటీలు ఫిబ్రవరి 8 తేదీన స్థానిక వేములవాడ పట్టణం శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వ హించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నుండి క్రీడా కారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## హంసిణి డిజి స్కూల్ మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లలో నూతన సంవత్సర వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్ మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా పిల్లలు , టీచర్లు రెండు స్కూల్లను డెకరేట్ చేసి ,పిల్లలందరూ డాన్సు ప్రోగ్రామ్స్ ,పాటలు మరియు మిమిక్రీ లాంటివి చేసి ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా పాఠశాలల కరస్పాండెంట్ నరాల సంతోష్ పిల్లలతో కలిసి కేకును కట్ చేసి కొత్త సంవత్సరానికి ఆహ్వాణ పలికారు. కార్యక్రమంలో పిల్లలు, టీచర్లు పాల్గొన్నారు. అంతేకాకుండా పిల్లలకు చదువుతోపాటు సాంస్క ృతిక కార్యక్రమాలు, డాన్స్ ప్రోగ్రామ్స్ వారికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు.







# వాగ్దేవి స్కూల్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు వాగ్దేవి స్కూల్ యాజమాన్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్లలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పిల్లలు ,టీచర్లు స్కూల్లను డెకరేట్ చేసి ,పిల్లలందరూ డాన్సు ప్రోగ్రామ్స్ ,పాటలు మరియు మిమిక్రీ లాంటివి చేసి ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా పిల్లలతో కలిసి కేకును కట్ చేసి కొత్త సంవత్సరానికి ఆహ్వాణ%శీ% పలికారు. కార్యక్రమంలో పిల్లలు, టీచర్లు పాల్గొన్నారు. అంతేకాకుండా పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ ప్రోగ్రామ్స్ వారికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారువాగ్దేవి హై స్కూల్, సుబ్రహ్మణ్య నగర్, వేములవాడ. ప్రిన్సిపల్, గుండెల్లి పరశురాం కరస్పాండెంట్స్, కందుకూరి శ్రీనివాస చారి, బనావత్ శ్రీనివాస్ నాయక్, చర్లపెల్లి రామక ృష? ఉపాధ్యాయ బ ృందం అందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఇచ్చట స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు

## - మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

- ఆర్ అండ్ ఆర్ కాలనీలో పరిపాలనకు కొత్త చిరునామా
- నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభం
- వెలుగొండ ప్రాజెక్టు పూర్తి దిశగా ప్రభుత్వం త్రాగునీటిపై మంత్రి హామీ
- నూతన జిల్లాతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ
- ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు
- మొట్టమొదటి ఎస్పీగా సేవలందించడం గర్వకారణం.
- హర్షవర్ధన్ రాజు
- మార్కా'పూర్' కాదు.. అభివృద్ధి ప్రతీకగా మార్కాపురం'గా పిలుద్దాం
- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**మార్కాపురం, డిసెంబరు 31, నీలగిరివార్త ప్రతినిధి:**

ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు నేపథ్యంలో బుధవారం పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఇన్చార్జి కలెక్టర్ పి. రాజబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు స్థానిక ప్రజలు, అధికారులు బాణసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు బాధ్యతలు స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరు




అందిస్తామని హామీ ఇచ్చారు. ఇన్చార్జి కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పాటుతో అన్ని శాఖల ఉన్నతాధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటారని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అడుగులు పడుతున్నాయని, రానున్న రోజుల్లో మార్కాపురం అభివృద్ధి చెందిన జిల్లాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నూతన జిల్లాతో శాంతిభద్రతల పరిరక్షణపై మరింత దృష్టి సారించవచ్చని అన్నారు. మొట్టమొదటి ఎస్పీగా సేవలందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా సాధన కోసం ప్రజలు చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఇకపై మార్కా'పూర్'గా కాకుండా అభివృద్ధిని ప్రతిబింబించేలా మార్కా'పురం'గా పిలవాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను "చంద్రన్న మార్కాపురం జిల్లా"గా పేరు మార్చేందుకు మరోసారి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి. చిన్న ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సిరి అనాధ వృద్ధులకు స్నేహ హస్తం అందించిన డాక్టర్ మహబూబ్ వలి

**మార్కాపురం డిసెంబర్ 31 నీలగిరి వార్తా ప్రతినిధి :**

చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అనాథ వృద్ధుల బాధలను గుర్తించిన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తన సొంత నిధులతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తర్లుపాడు మండలంలోని లింగారెడ్డి కాలనీలో గల సిరి అనాధ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులందరికీ దుప్పట్లు అందజేసి, చలి కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరాశ్రయ వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తాను" అని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి, భారత సైన్యంలో సేవలు అందించిన అనంతరం ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సమాజ సేవలకు గుర్తింపుగా ఆయనకు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి అవార్డులు లభించాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా,




అలాగే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభానితో పాటు స్థానికులు పాల్గొని డాక్టర్ మహబూబ్ వలి సేవలను అభినందించారు:

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన - టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మురమళ్ళ సత్యనారాయణమూర్తి కెవికె రంగారావు ఆకాశం వీర్రాజు ఆకాశం సత్యనారాయణ బెల్లంకొండ వ వెంకట రామారావు ముద్దు నూరి ప్రసాద్ రాజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను బుధవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. దొమ్మేరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కాపురంలో ఆధ్యాత్మిక వైభవం శిరిడి సాయిబాబా మందిరంలో విషు? సహస్రనామ అఖండ పారాయణం

**మార్కాపురం డిసెంబర్ 31 నీలగిరి వార్త ప్రతినిధి:**

శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం, నెహ్రూ బజార్, మార్కాపురం నందు భక్తులు డిసెంబర్ 20 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కోటి విషు? సహస్ర నామం పారాయణం పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఉదయం షోడసోపచార పూజలు నిర్వహించి లక్ష్మి నారాయణ హెూమము జరిగినది, ఆ తదుపరి భక్తులకు అన్న ప్రసాదం సమర్పించడం జరిగినది. సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు, 3 వ తేదీ శివ ముక్కోటి సందర్భంగా బాబా మందిరం లో వెలిసిన శివాలయం నందు శివ పార్వతుల ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు మందిరం వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపినారు, మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగరాజు, కమిటీ సభ్యులు గోపిశెట్టి కొండయ్య, సాయిబాబా, విజయ్, బొంతల సుధాకర్, సూరే నాగేశ్వర రావు, పాల్గొన్నారు, మహిళా కమిటీ సభ్యులు బొంతల భారతి, వరలక్ష్మి, అలవాల సుబ్బరత్నం, గౌరీ తదితరులు పాల్గొన్నారు విషు? సహస్ర నామము అత్యదిక ముగా పారాయణం చేసిన వారికి వెండి డాలర్స్ బహుకరించిన్నారు, కార్యక్రమం మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు పర్యవేక్షణ చేసినారు:



# మిత్రుడు కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**మంత్రాలయం డిసెంబర్ 31 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో సందీప్ అనే వ్యక్తి పదవ తరగతి వరకు అభ్యసించారు. సందీప్ కు అనారోగ్య సమస్యల వలన గత వారంలో మరణించడం జరిగింది. సందీప్ మరణ వార్త తెలుసుకొని 2004, 2005, బ్యాచ్కు సంబంధించిన పూర్వ విద్యార్థులు చలించిపోయి సందీప్ కుటుంబాన్ని ఎంతో కొంత ఆదుకోవాలని మానవ దృక్పథంతో ఈరోజు మంత్రాలయంలోని సందీప్ నివాసానికి చేరుకొని తమకు తోచిన ఆర్థిక సహాయం చేయాలని 64000 రూపాయలు సందీప్ భార్య స్రవంతికి అందించడం జరిగింది. తమ మిత్రుడు కుటుంబానికి ఏ సహాయ, సహకారం కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. సందీప్ కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దస్తగిరి, వీరేష్, లక్ష్మీకాంతరెడ్డి, చిరంజీవి, రామకృష?, రాఘవేంద్ర, భీమేష్,రాఘన్న ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన - టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలోతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష? గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను బుధవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఐ పంగిడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్న సత్యనారాయణ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కొవ్వూరు మండల జనసేన పార్టీ సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బుధవారం ఉదయం నుండి కాపవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న ఎస్బి కానిస్టేబుల్ రాజు యాదవ్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాళ్లపూడి మండలం స్పెషల్ బ్రాంచ్ ఎస్బి కానిస్టేబుల్ రాజు యాదవ్ కు బుధవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ నుంచి 2025 సంవత్సరం ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు. మండలంలో అంతర్గతంగా జరుగుతున్న కార్యక్రమాలు అసాంఘిక కార్యక్రమాలు ముందుగానే గుర్తించి పోలీస్ శాఖ సమాచారం అందించడంలో చురుకుగా విధులు నిర్వహించినందుకు ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ పాల్గొన్నారు. రాజు యాదవ్ కు ఎస్పీ డిఎస్పి సీఐ ఎస్ఐలు అభినందనలు తెలిపారు.



# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న - ఎస్సై టి రామకృష

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాళ్లపూడి ఎస్సై టి రామక ృష? బుధవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ నుంచి 2025 సంవత్సరం ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు ఈ ఏడాది పొడవునా చూపిన అత్యుత్తమ పనితీరు ఉత్తమ సేవలకు గాను, మండలంలో శాంతిభద్రతల పరిరక్షించడంలోను, అసాంఘిక కార్యక్రమాలును నిరోధించడం లోను లా అండ్ ఆర్డర్ ను సక్రమంగా అమలుపరిస్తూ ప్రజలు మన్ననలు పొందడం ద్వారా ఈ అవార్డు పొందారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి దేవకుమార్ పాల్గొన్నారు. అభినందనలు తెలిపారు స్టేషన్ సిబ్బంది ఆయన అభినందనలు తెలిపారు.



# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న సిఐ విశ్వం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొవ్వూరు పట్టణ సీఐ పీ.విశ్వం బుధవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ నుంచి 2025 సంవత్సరం ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. నేర పరిశోధన నేరస్తులను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది ఈ ఏడాది పొడవునా చూపిన అత్యుత్తమ పనితీరుకు గాను ఈ అవార్డు దక్కించుకున్నారు ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఏబిసిడి అవార్డు పొందిన విశ్వం ఈ సందఠరేగా ఎస్పీ డి.ఎస్.పి సిఐ ఎస్సైలు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# వెల్లటూర్ గ్రామ ప్రజలంత 2026 సం,,లో క్షేమంగా ఉండాలి

## వెల్లటూర్ గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ, ప్రతాపరెడ్డి

**చిన్నంబావి మండలం నీలగిరి వార్త**

చిన్నంబావి,మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామం లో ప్రజలందరూ, రాజకీయ నాయకులకు 2026వ సం,, నూతన సంవత్సరంలో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి హృదయపూర్వకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు గ్రామ ప్రజలందరికీ తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలంతా సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, మండల పరిషత్ సిబ్బందికి, మరియు రెవెన్యూ సిబ్బందికి, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా రిపోర్టర్లకు, ప్రజా సంఘల నాయకులకు, అన్ని శాఖల ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, ఆనందం సంతోషాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి ప్రతి బుధవారం సమీక్షా సమావేశం

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 31,నీలగిరి వార్త**

అధునాతన సౌకర్యాలతో, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి దేశంలోనే మన జిల్లా ఒక మోడల్ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేసేలా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి పనులపై అధికారులు పాఠశాల అభివృద్ధి కమిటీతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్రంలోని ప్రథమంగా నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు క్యాంపస్ విద్యాలయంగా, వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి లో ఏర్పాటు చేయనున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల రూపాయలతో నిర్మించే అధునాతన భవనాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోని నిర్మించడం అత్యంత ప్రత్యేకమైన విశేషంగా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు అనుగుణంగానే పనులు వేగవంతం చేసి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు మండలకేంద్రంలో 10 ఎకరాల్లో రూ.12.5 కోట్లతో అన్ని హంగులు, డిజైన్లతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో చదివే పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందించే విద్యను అందించేలా నిర్మిస్తున్న పాఠశాలల్లో అభివృద్ధి కమిటీ సభ్యులుగా పనిచేయడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో వినియోగించి, ఏలాంటి లాభపక్షకు లోను కాకుండా మంచి ఆలోచనతో పనిచేయాలని, కలెక్టర్ కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కృషిచేసి ఈ ప్రాంతానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, నిస్వార్థంతో పని చేసిన కమిటీ సభ్యులకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని వారిని రాష్ట్ర, జిల్లాస్థాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కలకూడదని వంగూరు, పోల్కంపల్లిలో కొనసాగుతున్న నిర్మాణాల వద్ద ఇసుకను డంపింగ్ చేయడం జరిగిందని, నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన డిజైన్ రూపంలోనే నిర్మాణాలు జరగాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి ప్రతి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించాలని ప్రతి మాసంలో ఒక సమావేశానికి కలెక్టర్ గా తను లేదా అదనపు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో వందశాతం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ఇప్పటికే పలువురు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించి కల్వకుర్తి, హైదరాబాద్లోని ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఈ పాఠశాల త్వరగా ఏర్పాటు చేస్తే వంగూరుతో పాటు అచ్చంపేట, ఉప్పునుంతల, డిండి, చారకొండ, వెల్దండ తదితర





మండలాల నుంచి వచ్చే విద్యార్థు సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని, అప్పుడు దేశం, రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది వచ్చి ఈ పాఠశాలను పరిశీలిస్తారని ఇది ఒక మోడల్ గా రూపుదిద్దుకుంటుందని కలెక్టర్ తెలిపారు.పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి నిధుల కొరత లేదని, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అంతకుముందు వంగూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ డిజైన్ ను, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నర్సరీ నుండి పదవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల వివరాలను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, తాహసిల్దార్ మనోహర్, ఎంపీడీవో బ్రహ్మచారి, మండల విద్యాధికారి మురళి మనోహర చారి, పాఠశాల నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి, ఏఈ కోటేశ్వరరావు, వంగూరు సర్పంచ్ యాదయ్య, తెలంగాణ పబ్లిక్ స్కూల్ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన - నామ కొండబాబు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామ తాడిపూడి సొసైటీ చైర్మన్ నామ కొండబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను బుధవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందఠరేగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. తాడిపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కొవ్వూరు మున్సిపాలిటీ గ్రేడ్ 1 గా మార్పు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మున్సిపాలిటీ గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 1 గా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వార్షిక ఆదాయం రు. 6 కోట్లు దాటడంతో ఈ నిర?యం తీసుకున్నట్టు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి తెలిపారు. భావన రత్నకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. తాజా హోదా తో పట్టణ అభివ ృద్ధికి మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు.



# హత్య కేసు లో నిందితుడికి జీవిత ఖైదు

## - 10000రూపాయల జరిమానా

## - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ ప్రతినిధి నీలగిరి వార్త డిసెంబర్ 31**



పొలం వద్ద ఉన్న బోరు బావి వివాదం నేపథ్యంలో పంపరి నాగేందర్ అనే వ్యక్తి రమేష్ గౌడ్ అనే వ్యక్తిని తన వ్యవసాయ పొలం వద్ద 08-09-2021 తేదీన గొడ్డలితో తల వెనుక భాగంలో తీవ్రంగా కొట్టడంతో రమేష్ గౌడ్‌కు తీవ్ర గాయాలై మరణించిన సంఘటన చోటు చేసుకుందిఈ ఘటనకు సంబంధించి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారులైన స్వామి మరియు శ్రీధర్ లు ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు.ప్రస్తుత దర్యాప్తు అధికారి రంగా కృష్ణ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా సమర్పించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నీలిమ నిందితుడు పంపరి నాగేందర్‌కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వెంకటేష్ లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్ సీడీఓ మహిపాల్ రెడ్డి సమర్థవంతంగా సహకరించి కేసు నిందితుడికి శిక్ష పడేందుకు కీలక పాత్ర పోషించారు.ఈ హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేందుకు అంకితభావంతో పనిచేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

**గార్ల డిసెంబర్ 31 నీలగిరి వార్త**

యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దని యాసంగి సీజన్ కు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు గార్ల మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ రెవిన్యూ పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేదని జిల్లాలో బఫర్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని మండలానికి కావాల్సిన యూరియా పంపించడం జరుగుతుందన్నారు ప్రస్తుత యాసంగి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా సరిపడా యూరియా పంపడం జరిగిందని వ్యవసాయ పోలీస్ రెవిన్యూ పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయంతో యూరియా పంపిణీ జరుగుతుందని రైతులు ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగానే కొనుగోలు చేయాలని గత యాసంగి సీజన్ కన్నా అధికంగానే యూరియా పంపిణీ జరిగిందని రైతులకు ఇబ్బంది జరగకుండా ప్రతిరోజు యూరియా అవసరాలకు సొసైటీ ఆగ్రో రైతు సేవ కేంద్రాలకు పంపడం జరుగుతుంద అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు

## రాజాసాబ్ మొదటి సినిమా అన్న మారుతి

ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదని రాజాసాబ్ డైరెక్టర్ మారుతి అన్నారు. రాజాసాబ్ మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చిందని మారుతి తెలిపారు. ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశానన్నారు. ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీరు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు. నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదని మారుతి తెలిపారు.

# శివాజీని అందుకే ఆపలేదు: నవదీప్

'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడేసమయంలో నవదీప్ కూడా స్టేజ్‌పై ఉన్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో చిట్‌చాట్ నిర్వహించింది. 'శివాజీ మాట్లాడుతున్నప్పుడు మీరెందుకు ఆపలేదు' అనే ప్రశ్నకు నవదీప్ సమాధానమిచ్చారు. ఎవరైనా వేదికపై మాట్లాడేసమయంలో ఆపడం భావ్యం కాదన్నారు. శివాజీ చాలా సీనియర్ అని చెప్పారు.





# ప్రభాస్ పెళ్లి మారునాడే నా పెళ్లి

## నవీన్ పోలిఎట్టి సరదా కామెంట్స్

టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి మరోసారి తన హ్యూమర్‌తో ప్రేక్షకులను నవ్వించారు. సంక్రాంతికి విడుదల కానున్న తన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన 'పెళ్లి రిసెప్షన్' ఈవెంట్‌లో మీడియా ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు. పెళ్లి గురించి ఎప్పటి నుంచో వస్తున్న వార్తలను ఎప్పుడు నిజం చేస్తారు? అని అడగగా.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో, ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను పెళ్లి చేసుకుంటా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తడమే కాకుండా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. ఎప్పటికప్పుడు తన పెళ్లి ప్రస్తావన వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో జరిగే అవకాశాలు లేవని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పిన నవీన్, ఇకపై తనను కూడా పెళ్లి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దన్న సందేశం ఇచ్చినట్టయ్యింది. అంతేకాదు ప్రభాస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పిన నవీన్.. ప్రభాస్ అన్న స్విగ్గీలో ఆర్డర్ పెడితే ఓటీపీ నాకు వస్తుంది అంటూ మరో సరదా వ్యాఖ్య చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి మాట్లాడుతూ.. తనను ఎక్కువ ప్రశ్నలు అడగకూడదని, ఆమె కోసం తానే మారిపోతానని తెలిపారు.ఇక సంక్రాంతి బాక్సాఫీస్ పోటీపై స్పందించిన నవీన్ పోలిశెట్టి, మెగాస్టార్ చిరంజీవి చిత్రంతో పాటు తన సినిమా విడుదలవుతున్నా ఎలాంటి భయం లేదన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి స్టార్‌గా ఎదగడానికి చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తి అని ప్రశంసించారు. చిరంజీవి నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమాను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు తమ సినిమా 'అనగనగా ఒక రాజు' కూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 14న విడుదలకు సిద్ధంగా ఉండగా, నవీన్ కామెంట్స్‌తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఈవెంట్ నిర్వహించారు. అందులో నవీన్ పొలిశెట్టి సందడి చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానమిచ్చారు.

# నువ్వు నాకు నచ్చావ్..నేడు రీరిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.

